మహాత్మాగాంధీకి ఘన నివాళులు



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తూ నగరపాలక సంస్థ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది తోడ్పడాలని మేయర్ స్రవంతి, కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సచివాలయ వ్యవస్థ నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కార్యదర్శులు, వలంటీర్లకు శుభాకాంక్షలను తెలియజేశారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ అందజేశారు. కార్పొరేటర్లు వాసంతి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

- సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మెప్మా పీడీ రవీంద్ర, ఐబీ అంకయ్య, ఎల్‌హెచ్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.
- ట్రంక్‌రోడ్డులోని గాంధీ విగ్రహానికి బీజేపీ నేతలు నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, నేతలు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, ఆంజనేయరెడ్డి, ముక్కు రాధాకృష్ణగౌడ్, యశ్వంత్‌సింగ్, నరసింహనాయుడు, రాజేష్, అశోక్‌నాయుడు, శ్రీనివాసులు, విజయలక్ష్మి, మిడతల రమేష్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్య, కోశాధికారి రమేష్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీధర్, కనకాద్రి పాల్గొన్నారు.

నెల్లూరు(దర్గామిట్ట): కలెక్టరేట్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నివాళులర్పించారు. ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి, సతీష్, అశోక్‌కుమార్, ఫయాజ్ పాల్గొన్నారు.

నెల్లూరు(టౌన్): మాగుంట లేఅవుట్లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. వీరి చిత్రపటాలకు నివాళులర్పించారు. కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని విద్యుత్ భవన్‌లో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ నివాళులర్పించారు.

- ఇందిరాభవన్‌లో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. అనంతరం ట్రంక్‌రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బాలసుధాకర్ పాల్గొన్నారు.

నెల్లూరు(పొగతోట): జెడ్పీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

- డ్వామా కార్యాలయంలో పీడీ వెంకట్రావ్, డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.
- ఎన్జీఓ హోమ్‌లో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు.

నెల్లూరు రూరల్: నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. న్యాయవాది సుందరరామిరెడ్డి, ప్రిన్సిపల్ గిరి పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): పడారుపల్లిలోని దివ్యాంగుల కాలనీలో గాంధీ జయంతిని నిర్వహించారు. కాలనీలోని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దివ్యాంగులు, వృద్ధులకు అన్నదానంతో పాటు వస్త్రాలను డాక్టర్ పవిత్ర, మానీష్ ఆధ్వర్యంలో అందజేశారు. క్రాంతి మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి, కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, మస్తాన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, జ్యోతి, ప్రమీలమ్మ, సీతమ్మ, కుసుమకుమారి, శారద, కమలాకర్ పాల్గొన్నారు.

- ట్రంక్‌రోడ్డులోని గాంధీ విగ్రహానికి స్వాతంత్ర్య సమరయోధుడు చలమయ్య ఆధ్వర్యంలో నివాళులర్పించారు. లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని జరిపారు. శరత్, నాగేశ్వరరావు, రవీంద్రనాథ్, వెంకటరత్నం పాల్గొన్నారు
- ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని దేవదాయ శాఖ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని చిల్డ్రన్స్ పార్కులో గాంధీ జయంతిని నిర్వహించారు. పార్కు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ శింగంశెట్టి మురళీమోహన్‌రావు, కార్యదర్శి రామ్మూర్తి, అసోసియేషన్ వ్యవస్థాపకుడు పాముల రమణయ్య సభ్యులు సగిలి జయరామిరెడ్డి, శివప్రసాద్‌నాయుడు, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- గాంధీకి మహాత్మాగాంధీ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనరసింహయాదవ్, మీరామొహిద్దీన్, కోశాధికారి వేముల విజయకుమార్ నివాళులర్పించారు. సన్ డయాగ్నొస్టిక్స్ అధినేత వేమిరెడ్డి అశోక్‌రెడ్డి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్లు అబ్దుల్ ఇసాక్, మస్తాన్‌వలీ, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సత్తార్, అసోసియేషన్ వ్యవస్థాపకుడు నారాయణ, దూడల వెంకయ్య, రాఘవేంద్రశెట్టి, రఘురామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.
- ట్రంక్‌రోడ్డులోని గాంధీ విగ్రహానికి వాకర్స్ ఇంటర్నేషనల్ 2022 ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కోశాధికారి నలుబోలు బలరామయ్యానాయుడు, ఏరియా కోఆర్డినేటర్ రాఘవేంద్రశెట్టి, రీజినల్ కౌన్సిలర్ రాఘవరెడ్డి, డిస్ట్రిక్ట్ కేబినెట్ గవర్నర్ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.
- ఏసీ స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు తలపనేని హరిబాబునాయుడు, కార్యదర్శి బిరదవోలు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి నసీర్ అహ్మద్, నలుబోలు బలరామయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు

ఎంపీ ఆధ్వర్యంలో నివాళి

నెల్లూరు రూరల్: మహాత్మాగాంధీ చిత్రపటానికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నగరంలోని ఎంపీ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పడారుపల్లిలోని దివ్యాంగుల కాలనీలో..



చిల్డ్రన్స్ పార్కులో..



మెప్మా కార్యాలయంలో..



బార్ అసోసియేషన్ కార్యాలయంలో..



ఏపీఆర్ఎస్ఏ ఆధ్వర్యంలో..



విద్యుత్ భవన్‌లో..



జెడ్పీ కార్యాలయంలో..



డీకేడబ్ల్యూ కళాశాలలో..

క్లుప్తంగా

ఖైదీలు పరివర్తన చెందాలి



కావలి: కావలి సబ్ జైలు, డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ జైల్లో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. మొదట గాంధీ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్ జైలు సూపరింటెండెంట్ కె.చిన్నసుబ్బయ్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ తప్పులు చేసి జైలుకు వచ్చి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, పరివర్తన చెంది, జైలు నుంచి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో కలిసి ఉన్నత జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఆత్మకూరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆత్మకూరు డీఎస్పీ ఎస్ కోటారెడ్డి అన్నారు. స్థానిక అభిరామ్ ఆస్పత్రిలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, మేకపాటి దీప్తి ఆధ్వర్యంలో సోమవారం మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సీఐ జి వేణు, ఎస్సై కె ముత్యాలరావు, ఎంఈఐ బి.రాములు, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సాధిక్‌హుస్సేన్, పట్టెడ మురళి, నందవరం ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



అనుమసముద్రంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వపరిపాలన సాగించే విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సచివాలయ ఉద్యోగుల జిల్లా యూనియన్ నాయకులు ఖాదర్‌వలి ఆధ్వర్యంలో మంగళవారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాల ద్వారా సాధించాలని 2019, అక్టోబర్ 2న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు మసూద్, వలంటీర్లు, గ్రామ ప్రజలు ఉన్నారు.

కోర్టు ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు



కావలి: స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా కావలి కోర్టు ప్రాంగణంలో సోమవారం కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కోర్టు ప్రాంగణంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ కాటా సురేందర్‌రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ జీ కృష్ణమోహన్, న్యాయవాదులు సాయి ప్రసాద్, ఓ బాలాజీ, పి.సునీల్ కుమార్‌సింగ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఆత్మకూరు: ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ఆత్మకూరు నుంచి జిల్లా క్రీడలకు ఎంపికైన విద్యార్థుల్లో ఇద్దరు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికై నట్లు ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు తెలిపారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జి శివమణి, ప్రియదర్శిని కళాశాల విద్యార్థి వై.వెంకట అభిరామ్ ఇటీవల జరిగిన అండర్-19 కేటగిరీలో ఎంపికయ్యారు. ఈ నెల 6వ తేదీ మదనపల్లిలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రాష్ట్ర కబడ్డీ పోటీలకు కావలి విద్యార్థినులు

కావలి: రాష్ట్ర అండర్-17 కబడ్డీ ఎంపికలు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సోమవారం జరిగిందని, కావలిలో జవహర్ భారతి జూనియర్ కళాశాల విద్యార్థినులు క్రీడా ప్రతిభను చాటుకుని ఎంపికై నట్లు ప్రిన్సిపల్ ఎం.శామ్యూల్‌రాజ్, పీడీ బ్రహ్మయ్య తెలిపారు. కీర్తన, అఖిల, మాలిని, రేవతి, శశిరేఖ ఎంపిక కావడంతో వారిని కళాశాల కరస్పాండెంట్, డైరెక్టర్లు అభినందించారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకటో డివిజన్లోని నవలాకులతోటకు చెందిన దాదాపు 100 మంది ముస్లిం యువత హైదర్ ఆధ్వర్యంలో పార్టీలో సోమవారం చేరారు. నగరంలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి ఎంపీ సాదరంగా ఆహ్వానించారు. పార్టీ నేతలు లేబూరు పరమేశ్వరరెడ్డి, హరిబాబు, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం



నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేటలోని ది ఐరన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా వలేటి ప్రభాకర్ రావు, పద్మాక్షి దంపతులు వ్యవహరించారు. సుమారు 200 మందికి ప్రసాదాన్ని అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి చుండూరు కృష్ణమూర్తి, కోశాధికారి అద్దెపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి



నెల్లూరు(బారకాసు): జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని పలువురు జర్నలిస్ట్ నేతలు కోరారు. గాంధీబొమ్మ వద్ద సేవ్ జర్నలిజం డేను ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రమేష్, సామ్నా జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, సహాయ కార్యదర్శి నరేంద్ర, కోశాధికారి హనోక్, సభ్యులు ప్రతాప్, నరసింహులు, గోపీనాథ్, శేఖర్‌బాబు, జ్యోతిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కమలాకర్‌రెడ్డి జన్మదినం



నెల్లూరు(బారకాసు): మాజీ కార్పొరేటర్ కోడూరు కమలాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కమలాకర్‌రెడ్డిని శ్రీ డెవలపర్స్ అధినేత రామిరెడ్డి రమేష్‌రెడ్డి, కంభం ప్రశాంత్‌రెడ్డి సత్కరించారు. అనంతరం నారాయణరెడ్డిపేట సమీపంలోని బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదానాన్ని నిర్వహించారు. మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఏ దాడులపై ఖండన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరానికి చెందిన పౌరహక్కుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు ఇంటిపై ఎన్ఐఏ అధికారుల దాడులను సీపీఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి



వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

వెంకటాచలం : మద్యం తాగి వాహనాలు నడిపడం, నిబంధనలు అతిక్రమించడం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి హెచ్చరించారు. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద సోమవారం ఎస్పీ స్వయంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు సీటు బెల్ట్ ధరించకపోవడం, మోటారు బైక్‌లో ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సీటింగ్ మొదలైన ఉల్లంఘనలకు ఈ-చలానా ద్వారా జరిమానాలు విధించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాత్రిపూట తిరిగే వాహనదారులను అప్రమత్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులతో ఫేస్ వాష్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలియజేశారు. అనంతరం వెంకటాచలం పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్‌లను ఆయన పరిశీలించి ప్రమాదాలకు కారణాలను అడిగి తెలుసుకుని నివారణకు చేపట్టాల్సిన చర్యలపై తగిన సూచనలిచ్చారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ హిమవతి, నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ 2, 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలి

ఆత్మకూరు: వీఎస్‌యూ డిగ్రీ 2, 4 సెమిస్టర్ ఫలితాలు వెంటనే విడుదల చేయాలని, అవి విడుదల చేయకుండానే 5వ తేదీ నుంచి డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు నిర్వహించేందుకు ప్రయత్నించడం సరికాదని ఏబీవీపీ ఆత్మకూరు భాగ్ కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ విధానంతో విద్యార్థులు నష్టపోతారని యూనివర్సిటీ అధికారులు పరిశీలించి ఇన్‌స్టంట్ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేత చేరిక



పార్టీలో చేరిన వారితో ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: మండలంలోని మానేగుంటపాడుకు చెందిన టీడీపీ నేత పిన్నంరెడ్డి మాధవరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. నార్తురాజుపాళెంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ పార్టీలో పలువురు చేరుతున్నారని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని పార్టీలకతీతంగా అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. అందరూ సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తినా అందరూ ఐకమత్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. మానేగుంటపాడు అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నేతలు అడపాల మోహనకృష్ణ, కారెంపూడి సుబ్బరామిరెడ్డి, బాలభాస్కర్ రెడ్డి, దువ్వూరు విజయకుమార్‌రెడ్డి, కాకి సుమన్, సాయిమోహన్‌రెడ్డి, నీలకంఠం శ్రీధర్‌రెడ్డి, కాకి శ్రీనివాసులు, కొండా శ్రీనివాసులురెడ్డి, మాణిక్యరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

శాంతి, అహింసలే జాతిపిత ఆయుధాలు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుధీర్‌నాయుడు

ఇందుకూరుపేట : శాంతి, అహింసలే జాతిపిత మహాత్మాగాంధీ ఆయుధాలు అని, వాటితోనే భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు అన్నారు. మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని స్వహస్తాలతో ఈ ఆశ్రమాన్ని ప్రారంభించడం మన అదృష్టమన్నారు. ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్ మహాత్ముని జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరించారు. విశ్రాంత ప్రొఫెసర్ శంకర్ ఛటర్జీ గాంధీ ఆశయాలను తెలియజేశారు. అనంతరం చిన్నారులు మహనీయుల వేషధారణలో అలరించారు. తొలుత ఆశ్రమంలోని గాంధీ, స్థల దాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలో శాశ్వత అన్నదాతలు సీఆర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్ నేతాజీ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అంజిబాబు, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, రవీంధర్ రెడ్డి, ఆశ్రమ కమిటీ సభ్యులు సుమంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, అల్లాభక్షు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన భానుకిరణ్

వెంకటాచలం : రైలు ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన వెంకటాచలం రైల్వేస్టేషన్ వద్ద సోమవారం రాత్రి జరిగింది. వెంకటాచలానికి చెందిన గజ్జికాల భానుకిరణ్ పూటుగా మద్యం తాగి రైలు పట్టాలు దాటుతుండగా నెల్లూరు వైపు నుంచి గూడూరు వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భానుకిరణ్‌ను రైల్వే సిబ్బంది అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.